సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...

# ఆదిలాబాద్ సూర్య

www.suryaa.com

గురువారం 03 ఏప్రిల్ 2025 పేజీలు 04

★ మంచిర్యాల ★ నిర్మల్ ★ కొమురం భీం ఆసిఫాబాద్



## మహనీయుల చరిత్రలను భావితరాలకు అందించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**



బహుజనుల రాజ్యాధికారం కొరకు పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని, మహనీయుల చరిత్రలను భావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం, జిల్లా అధికారులతో హాజరై పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బానిస ప్రజల సంక్షేమం కోసం, రాజ్యాధికారం కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని, ప్రభుత్వం మహనీయుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలను అధికారంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన మహానుభావుల చరిత్రను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్రెడ్డి, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, సాంఘిక సంక్షేమశాఖ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, సంబంధితఅధికారులుతదితరులు పాల్గొన్నారు.

### సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్

## పోరాట స్ఫూర్తి మరువలేనిది

**- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్**

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్ :**

సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి మరువలేనిదని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



కార్యక్రమం నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ పాల్గొన్నారు. ( మిగితా2లో)

### బహుజన రాజ్యాధికార పోరాటయోధుడు

## సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 02, సూర్య మేజర్ న్యూస్ :**

బహుజన రాజ్యాధికార పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో



జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, అధికారులు, గౌడ సంఘం నాయకులు, వెనుకబడిన తరగతుల కులాల సంఘాల నాయకులతో హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పాపాన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు



అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బహుజనుల కొరకు రాజ్యాధికార పోరాటాలు చేసిన యోధుడు, మొగలాయిల దౌర్జన్యాలకు, జమీందారులకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడని అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, ఇలాంటి మహనీయుల చరిత్రను భావితరాలకు అందించేందుకు అందరం సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి సజీవన్, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, గౌడ సంఘం నాయకులు బాలేష్ గౌడ్, సుదర్శన్ గౌడ్, మహిళ సంఘ అధ్యక్షురాలు అన్నపూర్ణ, వెనుకబడిన తరగతుల కులాల ప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### సన్న బియ్యం పంపిణీ

## సాఫీగా జరగాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**మామడ ,సూర్య మేజర్ న్యూస్ :**



జిల్లాలో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ సాఫీగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మామడ మండల కేంద్రంలోని రేషన్ షాపును కలెక్టర్ బుధవారం సందర్శించి, లబ్దిదారులకు స్వయంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. రేషన్ దుకాణానికి కేటాయించబడిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేసి, దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ ఉందా అని పరిశీలించారు. బయోమెట్రిక్ ద్వారా రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని గమనించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లాలో మంగళవారం నుండి సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, సకాలంలో లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ జరిగేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, పౌరసరఫరాల శాఖ అధికారులు, డీలర్స్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగాసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

## వర్ధంతి వేడుకలు

**- పాపన్న ఆశయాలను కొనసాగించాలి**

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్,సూర్య మేజర్ న్యూస్**

కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న 315,వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడుతూ



ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, బిసి వెల్ఫేర్ అధికారి రాజలింగు , బిసి నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

### రైస్ మిల్లర్లు తప్పనిసరిగా

## ప్రభుత్వ నిబంధనలను పాటించాలి

**- యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

**నిర్మల్ ఏప్రిల్ 2, సూర్య మేజర్ న్యూస్.**

యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా



కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఆమె యాసంగి వరి కొనుగోలు ప్రక్రియ నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. ( మిగితా..2లో )

### ధర్మం కోసం చేస్తున్న రథయాత్ర ను

# విజయవంతం చేద్దాం

### - ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు అగ్గిమల్ల గణేష్

**తలమడుగు, మార్చ్ 2 సూర్య మేజర్ న్యూస్:**
తెలంగాణ రాష్ట్రంలో బీసీ,ఎస్సీ, ఎస్టీ మైనార్టీ,అగ్రవర్ణ పేదల రాజ్య స్థాపనకై డాక్టర్ విశారదన్ మహారాజ్ చేపట్టే 1 లక్ష కిలో మీటర్ల మా



భూమి రథయాత్ర విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అగ్గి మల్ల గణేష్ అన్నారు. బుధవారం తలమడు గు మండలంలోని పలుగ్రామాల్లో పర్యటించారు. అనంతరం మండల కేంద్రంలో కర పాత్రలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 14 ఆదిలాబాద్ డైట్ మైదానంలో బహిరంగ సభ ఉంటుంది. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ అగ్రకులాల పేదలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో 90 శాతం గల యస్సి బీసీ ఎస్టీ పిడిత ప్రజల రాజ్యాధికారం కోసం ప్రజలను చైతన్య పరుస్తూ తమ సొంత కళ్ల పై తమ రాజ్యం సాదించుకోవడానికే ఈ మా భూమి రథయాత్ర ను డియస్పి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ ప్రారంభించడం జరుగుతుంది అని జనాభా ప్రతిపదికన న్యాయం చెయ్యకుండా ప్రజలను మోసం చేస్తున్న ఈ పార్టీలను ప్రజల ముందు ఎండగట్టేందుకే ఈ రథయాత్ర అని మహనీయులు కలలు కన్న రాజ్యం సాధించుకొనుటకు అన్ని సబ్బండా వర్గాల ప్రజలు భాగస్వామ్యం అయ్యి కలిసి మా భూమి రథయాత్ర విజయవంతం చేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ధర్మ సమాజ పార్టీ తలమడుగు మండల అధ్యక్షులు నవీన్ మహారాజ్, ప్రధాన కార్యదర్శి గంగన్న, శ్రీనివాస్, వినుకుమార్, గోవర్ధన్, మధుకర్, వినీల్, తదితరులు పాల్గొన్నారు.

### హెచ్ సీ యూ యూనివర్సిటీ

# భూముల వేలాన్ని ఆపాలి

### -పిడిఎస్ యూ, ఏఐఎస్బీ, యుఎస్ఎఫ్ఐ.

**మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 2,సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల జిల్లా కేంద్రంలో బుధవారం పిడిఎస్ యూ,ఏఐఎస్బి,యుఎస్ఎఫ్ఐ వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు హెచ్ సి యు లో జరుగుతున్న ఆందోళనలకు సంఘీభావం తెలియజేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హైదరాబాదులోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములవేలని ప్రభుత్వం వెంటనే నిలిపివేసి, న్యాయమైన నిరసనలు తెలిపిన విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్



చేశారు. ప్రజాపాలన చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం గురించి గళం విప్పే గొంతుకలపై కత్తులు పెట్టి అణిచివేసే ప్రయత్నాలు చేస్తుందని మండిపడ్డారు. యువత,విద్యార్థుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం అభివృద్ధి పేరిట ప్రకృతిని నాశనం చేస్తూ జీవహింసకు పాల్పడుతుందన్నారు. బూటకపు కేసులతో విద్యార్థులను బెదిరించాలని ప్రయత్నం చేస్తే భయపడేది లేదని,రెట్టింపు ఉత్సాహంతో హెచ్ సీ యు ఆశల రక్షణకు ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. విద్యార్థుల పోరాటలతో ప్రభుత్వాలే కులాయని ఇప్పటికైనా ప్రభుత్వం చేసి వేలంపాట నిర్ణయం వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడి ఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీకాంత్,ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సన్నీ గౌడ్, యుఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి ,నాయకులు సుమంత్, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలకు మెరుగైన వైద్య

# సేవలు అందించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**
ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్నగర్లో గల పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ అనారోగ్య సమస్యలపై ఆసుపత్రులకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని,



వేసవికాలం అయినందున వడదెబ్బ నుండి కాపాడుకునేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో మరిన్ని ర్యాంకులు సాధించాలి




**కడెం,ఏప్రిల్ 2,సూర్య మేజర్ న్యూస్ :**
కడెం మండలంలోని లింగాపూర్ శాంతినికేతన్ విద్యాలయం నుండి రుక్మాపూర్ సైనిక్ స్కూల్, గురుకుల పాఠశాలల్లో రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు శాలువలతో ఘనంగా సత్కరించి స్వీట్స్ తినిపించి సంబరాలు జరుపుకున్నారు. ఇలాగే ఉన్నత చదువులలో మరెన్నో ర్యాంకులు సాధించి మంచి ఉద్యోగాలు సాధించాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నిషిత,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మాకర్, ఉపాధ్యాయులు పరమేశ్వర్,వేంకటేశ్వర్,మహేష్,సంయుక్త,శైలజ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర భారత దేశ రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 02, సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల నియోజకవర్గం నస్పూర్ మండలం లోని కృష్ణా కాలనీలో బుధవారం 3, 4వ వార్డులో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. మంచిర్యాల




శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు ఆడెపు శ్యామల, డిసిసి మెంబర్ సూకల రమేష్, నస్పూర్ మండల అధ్యక్షులు బండారి సుధాకర్, నస్పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సురిమిల్ల వేణు, మాజీ జిల్లా యూత్ అధ్యక్షుడు తాళ్ళ సంపత్ రెడ్డి, 3వ వార్డు ఇన్చార్జి చిందం మల్లేష్, 4వ వార్డు మాజీ కౌన్సిలర్ బెడిక లక్ష్మి, మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎం డి నాసర్, 4 వ వార్డు అధ్యక్షులు ఉప్పుల రమేష్, 4వ వార్డ్ మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి, 3వ, 4వ వార్డ్ సింగరేణి రిటైర్మెంట్ సంఘం అధ్యక్షులు పుల్ల ఎల్లయ్య, కాంగ్రెస్ నాయకులు రాగిడి రాజు, పసుల రాకేష్, నేర్వెట్ల సీను, పెనుకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ బస్టాండ్ లో చలువేంద్రం ప్రారంభం

**నిర్మల్ ఏప్రిల్ 2, సూర్య మేజర్ న్యూస్.**
ఆర్టీసీ నిర్మల్ బస్ స్టేషన్ లో సత్యసాయి ట్రస్ట్ సౌజన్యంతో వేసవి కాలం ముగిసే వరకు ప్రయాణికులకొరకు చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు డిపోమేనేజర్ కే.పండరి తెలిపారు. ప్రయాణికులు చల్లని నీటిని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ప్రయాణికుల కొరకు సేవా దృక్పధంతో సత్యసాయి ట్రస్టు వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు వారిని డిపోమేనేజర్ అభినందించారు. కార్యక్రమములో అసిస్టెంట్ మేనేజర్ ఐ. రాజశేఖర్,స్టేషన్ మేనేజర్ ఏ. ఆర్.రెడ్డి కంట్రోలర్లు సత్యసాయి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

**మందమర్రి, ఏప్రిల్ 2, సూర్య మేజర్ న్యూస్.**
బడుగు, బలహీన వర్గాలను ఏకం చేసి రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి వేడుకలను మందమర్రి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని పాత బస్టాండ్ దేవాపూర్ రైల్వే గేట్ ప్రాంతంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం గౌడ సంఘం



నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. 17వ శతాబ్దంలోనే దక్కన్ గడ్డపై మొదటిసారిగా బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి బహుజన పోరాట యోధులు సర్దార్ సర్వాయి పాపన్న ఒక సాధారణ కులంలో జన్మించి ఆనాటి సామాజిక వ్యవస్థలో ఉన్న ఆధిపత్య కులాల అధికారాన్ని బానిసత్వాన్ని ధిక్కరించి దళిత బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. అణచివేత వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన సర్వార్ సర్దార్ పాపన్న గౌడ్ గోల్కొండ కోటపై మొట్టమొదటిసారి జెండా ఎగరవేసిన మహాయోధుడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం నాయకులు నోముల ఉపేందర్ గౌడ్, మడిపల్లి వెంకటేశ్వర గౌడ్, వద్దకొండ కనుకయ్య గౌడ్, సొల్ల వెంకా గౌడ్, నోముల శ్రీనివాస్ గౌడ్, సట్ల సంతోష్ గౌడ్, రంగు రవీందర్ గౌడ్, బండి శంకర్ గౌడ్, బుర్ర ఆంజనేయులు గౌడ్, పోతునూరి ప్రభాకర్ గౌడ్, కత్తి నర్సాగౌడ్, దూలం రవీందర్ గౌడ్, బండారి శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కొయ్యడ కుమార్ గౌడ్, రంజిత్ గౌడ్, శంకర్ గౌడ్, పంజాల రాజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ముందస్తు ఆస్తి పన్ను చెల్లించండి

# 5% శాతం రాయితీ పొందండి

### - క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ జి రాజు

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 2, సూర్య మేజర్ న్యూస్.**
తెలంగాణ రాష్ట్ర పురపాలక పరిపాలన శాఖ వారి ఆదేశాల ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన ఆస్తి పన్నును



2025 మార్చ్ 31 వరకు పూర్తిగా చెల్లించిన వారికి 2025-26 ఆర్థిక సంవత్సరమునకు గాను ముందస్తు చెల్లింపు చేసిన వారికి "ఎర్లీ బర్డ్ ఇన్సెంటివ్" స్కీమ్ ప్రకారము 5% రాయితీ(రిబేటు) చేసి ఆస్తి పన్ను చెల్లించుటకు వెసులుబాటు కల్పించడం జరిగిందని క్యాతనపల్లి మున్సిపాలిటీ కమిషనర్ జి రాజు బుధవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయమునననుసరించి కేతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణ ప్రజలందరు తమ ఆస్తి పన్నును ముందస్తుగా 2025 ఏప్రిల్ 30 తారీఖు లోపున చెల్లించి ప్రభుత్వము వారు ఇచ్చు 5% రాయితిని పొందాలని, ప్రభుత్వం కల్పించిన ఇట్టి సదావకాశాన్ని సద్వినియోగ పరుచుకుని పట్టణాభివృద్ధికి తోడ్పడగలరని క్యాతనపల్లి మున్సిపాలిటీ కమిషనర్ జి రాజు పేర్కొన్నారు.

